జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శనివారం | 21-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 130 పేజీలు: 8 వెల: రూ.7




# కంచిలి టు.. కబేళాకు..!

* మకరాంపురం పశువుల సంత నుంచి హైదరాబాద్, ముంబైకి తరలింపు * పశువులను వాహనాల్లో బంధించి తరలిస్తున్న దళారులు * తరలింపు సమయంలో కనీస నిబంధనలు పాటించని వైనం * మూగజీవాల అరణ్య రోదన * సుమారు 20 మంది వరకు ఈ దందా చేస్తున్న బ్రోకర్లు * వీరికి ఓ బడా నేత అండదండలు * కొందరు కంచిలి పోలీసుల కనుసన్నల్లోనే * వారికి నెలవారీ మామూళ్లు * పశువుల సంతతో కోట్లలో ఆదాయం * పంచాయతీకి మాత్రం రూపాయి రాని ఆశీలు * గతంలో ఈ అక్రమ దందాను అడ్డుకున్న ఓ మండల అధికారి * బదిలీ చేయించి మరీ పెత్తనం చేస్తున్న ఓ నేత * కన్నెత్తి చూడని పోలీసు అధికారులు



శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 20 (వార్త):
కంచిలి మండల కేంద్రానికి సమీపంలోని మకరాంపురంలో జాతీయ రహదారికి ఆనుకున్న ఉన్న పశువుల సంతలో ఆదివారం నాడు కోట్లలో పశువుల అమ్మకాలు సాగుతున్నాయి. ఆంధ్రా, ఒడిశా సరి హద్దు గ్రామాల నుంచి పశువులను ఇక్కడకు దళారులు తీసుకువస్తుంటారు. వాటిని హైదరాబాద్, కరీంనగర్, ముంబై తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ఈ పశువులను ఆయా ప్రాంతాల్లో కబేళాలకు తరలిస్తూ కాసులు చేసుకుంటున్నారు. ఈ పశువుల సంతలో సుమారు 20 మంది దళారులు ఈ దందాను కొనసాగిస్తున్నారు. వీరందరికీ ఒక బాస్ ఉన్నాడు. హైదరాబాద్, ముంబై నుంచి వ్యాపారులతో డీల్ చేస్తుంటాడు. లావాదేవీలన్నీ ఇతగాడే చేస్తుంటాడు. ఆయన చెప్పిందే రేటు. ఎవరు కూడా అతని మాటను ధిక్కరించరు. ఆయన ఎప్పుడూ సంతకు రాడు. నమ్మకస్తులైన దళారులతో ఈ వ్యాపారం సాగిస్తుంటాడు. కొం దరు కంచిలి పోలీసులకు నెలవారీ మామూళ్లు ఇస్తుంటారు. దీంతో వారు ఇటువైపుగా కన్నెత్తి చూడరు. దాడులు ఏమైనా ఉన్నాయంటే ముందుగానే వారే దళారులకు సమా చారం ఇస్తుంటారు. కంచిలి సంత నుంచి పశువులు వ్యాన్లలో ఎక్కించి కబేళాలకు తరలిస్తున్నారు. పోలీసులు, రాజకీయ నేతల పలుకుబడి ఉన్న వ్యక్తుల హయంలోనే ఈ దందా జరుగుతోందని, తమను ఎవరేం చేయలేరని కొందరు దళారులు చెబుతుండడం గమనార్హం. పశువుల తరలింపు అంతా గుట్టుచప్పుడు కాకుండా కంటైనర్ల ద్వారా జరుగుతోంది. పశువులు అరవకుండా వాటి మూతులకు గుడ్డలు కట్టీ బంధించి వాహనాల్లో తరలిస్తున్నారు. మున్ముందు ఇలానే పశువుల తరలింపు సాగితే శ్రీకాకుళం జిల్లాలో పాడిపశువులు అంతరించిపోయే అవకాశం ఉంది. మకరాంపురం పంచాయతీకి కోట్లలో ఆదాయం వస్తున్నా.. పంచాయతీకి మాత్రం ఒక్క రూపాయి ఆశీలు చెల్లించడం లేదు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇచ్ఛాపురం సర్కిల్ పరిధిలో పోలీసు అధికారులు కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు మొదట్లో సంతకు వెళ్లి హడావిడి చేస్తుంటారు. ఆ తర్వాత వారు ఎందుకు సైలెంట్ అవుతుంటారో ఆ పెరుమాళకే ఎరుక. గతంలో ఈ సంతలో అక్రమ దందాను ఓ మండల అధికారి అడ్డుకున్నారు. దీంతో ఓ నేత మరీ పూనుకుని మండల అధికారిని ఇక్కడి నుంచి వేరే చోటుకు బదిలీ చేయించారు. దీంతో ప్రస్తుతం ఉన్న కొందరు మండల అధికారులు.. తమకెందుకులే అన్న ధోరణిలో ఉన్నారు. ఇచ్చింది పుచ్చుకుని సైలెంట్‌గా ఉండడమే మేలని భావిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్ట్రిక్ట్ ఉంటారని టాక్ ఉంది. ఆయన పశువుల తరలింపుపై దృష్టి సారిస్తే ఈ అక్రమ దందాకు అడ్డుకట్టపడుతుందని పలువురు భావిస్తున్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413